Registered No. HSE/49. [Price : Rs.2.00 Paise

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY

## PUBLISHED BY AUTHORITY

No. 8] AMARAVATI, THURSDAY, --th NOVEMBER 2021.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 22nd November, 2021.

## L. A. BILL No. 8 of 2021.

### A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH REGISTRATION OF HORTICULTURE NURSERIES (REGULATION) ACT, 2010.

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy Second year of the Republic of India as follows :

Short title and Commencement.

1. (1) This Act may be called the Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) (Amendment) Act, 2021.

(2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

Amendment of section 2.

Act No. 13 of 2010.

2. In the Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) Act, 2010, (hereinafter referred to as the Principal Act), in section 2,-

(i) for Clause (b), the following shall be substituted, namely,

"(b) Director' means the Commissioner of Horticulture or Director of Horticulture, Andhra Pradesh;"

(ii) for Clause (f), the following shall be substituted, namely,-

"(f) **'Horticulture Nursery'** means any place, where Horticulture plants, fruits vegetables, **spices, condiments, flowers, Ornamental, Medicinal & Aromatic plants and Plantation Crops** are in the regular course of business, propagated and sold for transplantation;".

(iii) in clause (g), after the words "plantation crops, vegetable plant,", the words "spices and condiments" shall be inserted.

(iv) in clause (m), the words "the ultimate" shall be omitted.

(v) after clause (t), the following clause shall be added, namely,-

"(u) 'Shade net / Poly House Nursery' means Shade net / Poly House used for production of Horticulture Plants".

Amendment of section 4.

**3.** In the Principal Act, for section 4, the following shall be substituted, namely,-

**"4. Owner of a Horticullture Nursery to obtain license:** No owner of a Horticulture nursery (except shade net nurseries) shall, after the expiry of six months from the date of commencement of this Act or from the date on which he becomes owner of such nursery; whichever is later, conduct or carry on the business of Horticulture nursery, except under and in accordance with a license obtained by him from the competent authority under the provisions of this Act and the rules made thereunder. In case of shade net / Poly House nurseries, the owner shall obtain license before start of first sale:

Provided that, where an owner has more than one nursery whether in the same town or village or in different town or village in the same name and style or otherwise, he shall obtain a separate license in the respect of each such nursery.".

Amendment of section 6.

**4.** In the Principal Act, in section 6,-

(i) in clause (d), for the words "State Horticulture Board;",

the words "State Horticulture Department or Dr. YSR Horticuture University or any competent institutions under ICAR, Government of India;" shall be substituted.

(ii) in clause (j), for the words "after the date of conclusion of the transsaction;", the words "from the date of transaction;" shall be substituted.

(iii) for clause (o), the following shall be substituted, namely,-

"(o) Quality standards as prescribed by the Commissioner or Director of Horticulture from time to time shall be followed by the licensee for producation and sale of the plant material;".

(iv) in clause (p) after the words "pests and diseases", the word "and" shall be added.

(v) after Clause (p), the following clause shall be added, namely,-

"(q) All nuserymen involved in production have to undergo tranining conducted by Dr. YSR Horticulture University / Department of Horticulture / any other recognized institute on plant propagation, plant protection measures and Nursery management.",

Amendment of section 7.

5. In the Principal Act, in section 7, in clause (e) for sub-clause (i), the following shall be substituted, namely,-

"(i) Poor quality of Produce,".

Amendment of section 8.

6. In the Principal Act, for section, 8 including marginal heading, the following shall be substituted, namely,-

Power to regulate or prohibit import, export or transport of certain Horticultre plants.

"8. The Commissioner of Horticulture may for the purpose of maintaining the quality of any horticulture plant grown in any part of the State or to protect them from injurious insects, pests or plant diseases, by order regulate or prohibit such Horticulture plants subject to such restrictions and conditions as it may impose, on bringing in or taking them across the customs frontiers as define by the Central Government or transport from other States of India to Andhra Pradesh or within the State, of any Horticulture plants of unknown pedigree or affected by any infectious or contagious pests or diseases,.".

Amendment of section 9.

**7.** In the Principal Act, in section 9, in sub-section (1), for clauses (d) and (e), the following shall be substituted, namely,-

"(d) If in the opinion of such competent authority, Nurserymen/ Owner has become incompetent to conduct or possess such horticulture nursery;

(e) If Nurserymen/Owner has refused to surrender or produce his license or the registers and other record or records required to be maintained under this Act or the Rules made there under to the comtetent authority or any person authorized by it;".

Amendment of section 10.

**8.** In the Principal Act, for section 10 including marginal heading, the following shall be substituted, namely,-

No compensation for suspension or cancellation of license.

"**10.** Where any license is suspended or cancelled under this Act, the nurseryman shall not be entitled to any compensation including the refund of any fee paid by him for the license."

Addition of New section 11-A.

**9.** In the Principal Act, after section 11, the following new section shall be added, namely,-

Package and their labeling.

"**11-A.** (1) package or container containing plant or plants shall be distinctly labeled to distinguish the kind of variety sold.

(2) In the case the package or container contains plants of more than one kind of variety, each individual plant shall be labeled.

(3) The name of root stock and the scion shall be mentioned on lable.".

Amendment of section 15.

**10.** In the Principal Act, in section 15,

(i) in sub-section (1), for clause (c), the following shall be substituted namely,-

"(c) to examine any person having control of or employed in connection with such nursery.".

(ii) for sub-section (4), the following shall be substituted, namely,-

"(4) Commissioner or Director of Horticulture may constitute a committee at District level for the purpose of certifying the quality of the plant material produced by the licensee.".

## STATEMENT OF OBJECTS AND REASONS

The Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) Act, 2010. (Act No. 13 of 2010) was enacted in 2010. Since then, many developments have taken place in production of planting material. Hence , it is felt that there is a need to amend the said Act for setting up of standards based on the recent developments as well as experience acquired in the field to ensure production and supply of quality plant material to improve the productivity and production of Horticulture crops in the State.

In this regard, a Committee was formed consisting of Senior Officers of the Department of Horticulture, Scientists from Dr. YSR Horticulture University, representatives from Nursery growers etc., and also considering the draft Bill of Model Nursery Act (Central Act), they have recommended suitable amendments to the said Act, 2010 based on the existing field requirements, with specific provisions regarding the assurance of quality of plant material to be supplied to the farmers from private nurseries.

Accordingly, the certain amendments are proposed to the said Act, 2010 with the following objects and reasons :

(i) To fulfill the aim of the Government to supply quality and certified plant material to the farmers.

(ii) To include certain leftover crops listed in present Act i.e., Spices, Condiments, Flowers, Ornamental, Medicinal & Aromatic plants and Plantation crops, as these are also Horticulture crops.

(iii) To bring the Shade net / Poly House nurseries sector, producing Chilli, Tomato and other vegetable seedlings on large scale under the purview of the Act, as 90% of farmers purchase the plant material / seedling grown in Shade net Nurseries.

(iv) To bring Nursery owners of shade net/Poly house nurseries under the purview of the Act, by fixing minimum period for obtaining licenses.

(v) By involving Dr. YSR Horticulture University and Universities under ICAR, the quality standards of Horticulture plants, can be improved by adopting proper package of practices.

(vi) To enrich the knowledge of nursery owners on new/innovative technologies in nursery sector, to facilitate production of pest and disease free quality plant material.

(vii) As final produce, produced from plant material supplied through nurseries are not only fruits, but also includes Vegetables, Flowers, Spices, Condiments, ornamental and Medicinal plants etc.

(viii) To permit the Nursery owners to bring new crops / varieties of plants from different parts of the country without losing much time but without deviating the objective of restricting the entry of new pests and diseases in the State.

(iX) To help the farmers for recognition /traceability of different varieties in the lot and to enable the farmers to take up variety wise planting in the main field and varietal mixing can be avoided.

As the existing provisions of the Act do not provide to meet the above said objects, it has been decided to amend the said Act suitably.

The Bill seeks to give effect to the above decision.

**KURASALA KANNABABU,**

MINISTER FOR AGRICULTURE & COOPERATION.

## MEMORANDUM REGARDING DELEGATED LEGISLATION

Clause 1(2) of the Bill authorizes the Government to issue notification in respect of the matters specified therein and generally to carry out the purposes of the Act.

All such the notification issued, which are intended to cover the matters mostly of procedural in nature are to be laid on the table of the both Houses of the State Legislature and will be subject to any modifications made by the Legislature.

The above provisions of the Bill regarding delegated legislation are thus of normal type and mainly intended to cover matters of procedure.

KURASALA KANNABABU,

MINISTER FOR AGRICULTURE & COOPERATION.

**MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY**

***

The Andhra Pradesh Registration of Horticulture Nurseries (Regulation) (Amendment) Bill, 2021, after it is passed by the Legislature of the State, may be submitted to the Governor for his assent under article 200 of the Constitution of India.

KURASALA KANNABABU,

MINISTER FOR AGRICULTURE & COOPERATION.

**P. BALAKRISHNAMACHARYULU,**

Secretary to State Legislature.

**ఆంధ్రప్రదేశ్ బిల్లులు**

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ**

**ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో**

**2021, నవంబరు నెల, 22వ తేదీన ప్రవేశపెట్టబడినది.**

## 2021లోని 8వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రీకరణ (క్రమబద్ధీకరణ) చట్టము, 2010ని ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బై రెండవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది.

సంగ్రహనామము మరియు ప్రారంభము.

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రీకరణ (క్రమబద్ధీకరణ) (సవరణ) చట్టము, 2021 అని పేర్కొనవచ్చును.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి రావలెను.

2వ పరిచ్ఛేదమునకు సవరణ. 2010లోని 13వ చట్టము.

2. ఆంధ్రప్రదేశ్ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రీకరణ (క్రమబద్ధీకరణ) చట్టము, 2010 (ఇందు ఇటు పిమ్మట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో,-

(i) ఖండము (బి)కి బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

"(బి) "డైరెక్టరు" అనగా ఆంధ్రప్రదేశ్ ఉద్యాన కమీషనరు లేదా ఉద్యానశాఖ డైరెక్టరు అని అర్థము;"

(ii) ఖండము (ఎఫ్)కు బదులుగా,ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

"(ఎఫ్) "ఉద్యాన నర్సరీ" అనగా ఉద్యాన మొక్కలు, పండ్లు, కూరగాయలు, మసాలా దినుసులు, మసాలాలు, పుష్పములు, అలంకరణ, ఔషధ మరియు సుగంధ మొక్కలు మరియు పంటల నాట్లు,క్రమపద్ధతిలో వ్యాపారము, ప్రచారముగావించు మరియు విక్రయించు, నాట్లువేయు ఏదేని స్థలము అని అర్థము;"

(iii) ఖండము (జి)లో "పంటలు వేయుట, కూరగాయల మొక్కలు" అను పదముల తరువాత "మసాలా దినుసులు మరియు మసాలాలు" అను పదములను చొప్పించవలెను.

(iv) ఖండము (ఎమ్)లో "తుది" అను పదములను వదిలివేయవలెను.

(v) ఖండము (టి) తరువాత, ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా:-

"(యు) "షేడ్‌నెట్/పోలీహౌసు నర్సరీ" అనగా ఉద్యాన మొక్కల ఉత్పత్తి కొరకు ఉపయోగించే షేడ్‌నెట్/పోలీహౌసు అని అర్థము".

4వ పరిచ్ఛేదమునకు సవరణ.

3. ప్రధాన చట్టములోని 4వ పరిచ్ఛేదమునకు బదులు ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

"**4. ఉద్యాన నర్సరీ యజమాని లైసెన్స్‌ను పొందుట:**ఈ చట్టపు నిబంధనలు మరియు అందు చేయబడిన నియమముల క్రింద ఉద్యాన నర్సరీ యజమాని (షేడ్‌నెట్ నర్సరీలు మినహాయించి) ఈ చట్టపు ప్రారంభ తేదీ నుండి ఆరు మాసములు గడిచిన తరువాత లేదా అట్టి నర్సరీకి ఆయన యజమాని అయిన తేదీ నుండి వీటిలో ఏది తరువాత అయితే అప్పటి నుండి సమర్థ ప్రాధికార సంస్థ నుండి అతడు తగిన విధముగా లైసెన్స్ పొందిననే తప్ప ఉద్యాన నర్సరీ వ్యాపారమును నిర్వహించరాదు లేదా కొనసాగించరాదు. షేడ్‌నెట్/పోలీహౌస్ నర్సరీలకు సంబంధించి, యజమాని తొలి విక్రయం ప్రారంభించడానికి ముందే లైసెన్స్ పొందవలెను.

అయితే, ఆ యజమాని అదే పట్టణము లేదా గ్రామము లేదా వేరువేరు పట్టణము లేదా గ్రామములో అదే పేరుపై మరియు అదే రీతిలో లేదా ఇతర విధముగా ఒకటి కంటె ఎక్కువ నర్సరీలను కలిగి ఉన్నపుడు, ఆయన అట్టి ప్రతి నర్సరీ విషయములో విడివిడిగా లైసెన్సులు పొందవలసియుండును.".

6వ పరిచ్ఛేదమునకు సవరణ.

4. ప్రధాన చట్టములోని, 6వ పరిచ్ఛేదములో,-

(i) ఖండము (డి)లోని "రాష్ట్ర ఉద్యాన బోర్డు;" అను పదములకు బదులుగా "రాష్ట్ర ఉద్యానశాఖ లేదా డా॥ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము లేదా భారత ప్రభుత్వ ఐసిఎఆర్ క్రింద ఏవేని సమర్థ సంస్థలు;" అను పదములను ఉంచవలెను.

(ii) ఖండము (జె)లో "లావాదేవీ పూర్తిఅయిన తేదీ తరువాత," అను పదములకు బదులుగా "లావాదేవీ తేదీ నుండి;" అను పదములను ఉంచవలెను.

(iii) ఖండము (ఓ)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

"(ఓ) ఆయా సమయములందు కమీషనరు లేదా ఉద్యాన డైరెక్టరు ద్వారా విహితపరచబడునట్టి నాణ్యత ప్రమాణములను, మొక్కల సరుకు ఉత్పత్తి మరియు విక్రయము కొరకు లైసెన్సు పొందిన వ్యక్తి అనుసరించవలెను;"

(iv) ఖండము (పి)లోని "చీడలు మరియు పీడలు" అను పదముల తరువాత "మరియు" అను పదమును చేర్చవలెను.

(v) ఖండము (పి) తరువాత, ఈ క్రింది ఖండమును చేర్చవలెను, అదేదనగా:-

"(క్యూ) ఉత్పత్తిలో నిమగ్నులైన నర్సరీ పెంపకందారులందరు డా॥వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము/ఉద్యానశాఖ/మొక్క గురించి ప్రచారము, మొక్క సంరక్షణ చర్యలు మరియు నర్సరీ యాజమాన్యముచే ఏదేని ఇతర గుర్తింపు పొందిన సంస్థ ద్వారా నిర్వహించబడునట్టి శిక్షణ కార్యక్రమములో పాల్గొనవలెను.".

7వ పరిచ్ఛేదమునకు సవరణ.

5. ప్రధాన చట్టపు, 7వ పరిచ్ఛేదములోగల ఖండము(ఇ)లోని ఉప-ఖండము (i)కి బదులుగా, ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

"(i) నాణ్యత తక్కువగా ఉన్న ఉత్పత్తి;".

8వ పరిచ్ఛేదమునకు సవరణ.

6. ప్రధాన చట్టములోని మార్జినల్ శీర్షికతో పాటు 8వ పరిచ్ఛేదమునకు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

కొన్ని ఉద్యాన మొక్కల దిగుమతి, ఎగుమతి లేదా రవాణాను క్రమబద్ధము లేదా నిషేధించుటకు అధికారము.

"8. రాష్ట్రములోని ఏదేని భాగములో పెంచబడిన ఏదేని ఉద్యాన మొక్క నాణ్యతను నిర్వహించు నిమిత్తము లేదా వాటిని హానికరమైన కీటకములు, చీడలు లేదా మొక్క తెగుళ్ళ నుండి రక్షించేందుకు ఉద్యాన కమీషనరు తాను విధించునట్టి నిర్బంధనలు మరియు షరతులకు లోబడి అట్టి ఉద్యాన మొక్కలను, వంశము తెలియని మొక్కలను లేదా ఏవేని అంటురోగాలు లేదా సాంక్రమిక తెగుళ్లు లేదా వ్యాధులు సోకిన ఏవేని ఉద్యాన మొక్కలను కేంద్ర ప్రభుత్వము లేదా రవాణాచే నిర్వహించబడినట్లుగా కస్టమ్స్ సరిహద్దుల ద్వారా భారతదేశములోని ఇతర రాష్ట్రముల నుండి ఆంధ్రప్రదేశ్‌కు లేదా రాష్ట్రంలోపల రవాణాచేయుటను, ఉత్తరువు ద్వారా క్రమబద్ధము చేయవచ్చును లేదా నిషేధించవచ్చును".

7. ప్రధాన చట్టము యొక్క 9వ పరిచ్ఛేదములోని ఉప-పరిచ్ఛేదము (1)లో గల ఖండములు (డి) మరియు (ఇ)లకు బదులుగా, ఈ క్రింది వాటిని ఉంచవలెను, అవేవనగా:- 9వ పరిచ్ఛేదమునకు సవరణ.

"(డి) అట్టి సమర్థ ప్రాధికార సంస్థ, నర్సరీ పెంపకందారులు/యజమాని అట్టి ఉద్యాన నర్సరీని నిర్వహించుటకు లేదా కలిగి ఉండుటకు అసమర్థులైనట్లు భావించినయెడల;

(ఇ) నర్సరీ పెంపకందారులు/యజమాని ఈ చట్టము లేదా అందు చేయబడిన నియమముల క్రింద సమర్థ ప్రాధికార సంస్థకి లేదా దానిచే ప్రాధికారమీయబడిన ఎవరేని వ్యక్తిని తన లైసెన్సు లేదా రిజిష్టర్లు మరియు ఇతర రికార్డు లేదా రికార్డులను సమర్పించుటకు లేదా దాఖలు చేయుటకు నిరాకరించినపుడు;"

8. ప్రధాన చట్టము యొక్క 10వ పరిచ్ఛేదము మరియు అందలి మార్జినల్ శీర్షికకు బదులుగా ఈక్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:- 10వ పరిచ్ఛేదమునకు సవరణ.

"10. ఈ చట్టము క్రింద ఏదేని లైసెన్సు సస్పెండు లేదా రద్దు చేయబడినపుడు, నర్సరీ పెంపకందారు లైసెన్సు కొరకు చెల్లించిన ఏదేని రుసుము వాపసుతో సహా ఏదేని నష్టపరిహారమునకు హక్కు కలిగి ఉండరు;" లైసెన్సు సస్పెన్షను లేదా రద్దునకు ఎటువంటి నష్టపరిహారము లేకుండుట.

9. ప్రధాన చట్టములోని 11వ పరిచ్ఛేదము తరువాత ఈ క్రిందిక్రొత్త పరిచ్ఛేదమును చేర్చవలెను, అదేదనగా:- 11-ఎ అను కొత్త పరిచ్ఛేదమును చేర్చుట.

"11-ఎ.(1) విక్రయించిన జాతి రకమును గుర్తించేందుకు వీలుగా స్పష్టముగా మొక్క లేదా మొక్కల ప్యాకేజి లేదా వాటిని కలిగివున్న కంటైనర్ లేబిలింగు చేయవలెను. ప్యాకేజి మరియు వాటి లేబిలింగు.

(2) మొక్కలను కలిగివున్న ప్యాకేజి లేదా కంటైనర్‌లో ఒక జాతి కంటే ఎక్కువ రకము ఉన్నయెడల ప్రతిదానిపై విడివిడిగా లేబిలింగు చేయవలెను.

(3) నిల్వ ఉంచిన మొక్క వేరు మరియు వాటి వంశమును ఆ లేబుల్‌పై పేర్కొనవలెను.".

10. ప్రధాన చట్టము యొక్క 15వ పరిచ్ఛేదములో,- 15వ పరిచ్ఛేదమునకు సవరణ.

(i) ఉప-పరిచ్ఛేదము (1)లోని ఖండము (సి)కి బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా:-

"(సి) అట్టి నర్సరీతో సంబంధమున్న నియంత్రణ కలిగివున్న లేదా అందు నియమించబడిన ఎవరేని వ్యక్తి పరీక్షించుటకు.".

(ii) ఉప-పరిచ్ఛేదము (4)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,-

"(4) లైసెన్సుదారు ఉత్పత్తి చేసిన మొక్కల సరుకు యొక్క నాణ్యతను ధ్రువీకరించేందుకు జిల్లా స్థాయిలో ఒక కమిటీని, కమీషనరు లేదా ఉద్యానశాఖ డైరెక్టరు ఏర్పాటు చేయవచ్చును.".

## ఉద్దేశాలు - కారణాలు

ఆంధ్రప్రదేశ్ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రీకరణ (క్రమబద్ధీకరణ) చట్టము, 2010 (2010లోని 13వ చట్టము)ను 2010లోనే శాసనము చేయడమైనది. అప్పటి నుండి మొక్కల సరుకును ఉత్పత్తి చేయడంలో అనేక అభివృద్ధులు చోటు చేసుకున్నాయి. అందుచేత రాష్ట్రంలో ఉద్యాన పంటల ఉత్పాదకత మరియు ఉత్పత్తిని మెరుగుపరచేందుకు, ఆ రంగములో సంపాదించిన అనుభవముతో నాణ్యమైన మొక్కల సరుకును ఉత్పత్తిచేసి సరఫరా చేసేందుకు వీలుగా ఇటీవలి అభివృద్ధులపై ఆధారపడి ప్రామాణికతలను ఏర్పాటు చేసేందుకు సదరు చట్టమును సవరించవలసిన అవసరమున్నదని భావించడము జరిగింది.

ఈ సందర్భంగా, డా॥ వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము, నర్సరీ పెంపకపుదార్ల మొదలైన వారి ప్రతినిధులతోను మరియు మోడల్ నర్సరీ చట్టము (కేంద్ర చట్టము) యొక్క ముసాయిదా బిల్లును కూడా పరిగణనలోనికి తీసుకొని ఉద్యానశాఖ సీనియరు అధికారులు, శాస్త్రజ్ఞులతో కూడిన ఒక కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అందు ప్రైవేటు నర్సరీల నుండి రైతులకు నాణ్యమైన మొక్కల సరుకును సమకూర్చే విషయములో నిర్దిష్టమైన నిబంధనలతో కూడి ఈ రంగంలోని ప్రస్తుత ఆవశ్యకముల ఆధారముపై సదరు 2010 చట్టమునకు తగిన సవరణలను చేసింది.

తదనుసారంగా, ఈ క్రింది లక్ష్యములు మరియు కారణములతో సదరు చట్టము, 2010కి కొన్ని సవరణలను సూచించడం జరిగింది, అవేవనగా:

(i) రైతులకు నాణ్యమైన మరియు ధ్రువీకృత మొక్కల సరకును సరఫరాచేసే ప్రభుత్వ లక్ష్యమును నెరవేర్చుటకు.

(ii) ప్రస్తుత చట్టములోని జాబితాలో చేర్చబడని కొన్ని పంటలను చేర్చుట అనగా అవికూడా ఉద్యాన పంటలే కనుక మసాలా దినుసులు, మసాలాలు, పుష్పములు, అలంకరణ, ఔషధ మరియు సుగంధ మొక్కలు మరియు ప్లాంటేషన్ పంటలు చేరి ఉంటాయి.

(iii) 90 శాతము మంది రైతులు షేడ్‌నెట్ నర్సరీల నుండి మొక్కల సరుకు/మొక్కల నారును, షేడ్‌నెట్/పోలిహౌసు నర్సరీ రంగమును, మిరప, టమాటో మరియు ఇతర కూరగాయల నార్లు అధిక పరిమాణంలో ఉత్పత్తి చేస్తున్నందున వీటిని ఈ చట్టము క్రిందికి తీసుకురావడము.

(iv) లైసెన్సులు పొందే కనీస కాలావధిని స్థిరీకరించడము ద్వారా షేడ్‌నెట్/పోలీహౌసు నర్సరీల నర్సరీ యజమానులను ఈ చట్టము క్రిందికి తీసుకొని రావడము.

(v) సక్రమమైన ప్యాకేజి ఆచరణలను అనుసరించడం ద్వారా ఉద్యాన మొక్కల ప్రామాణిక నాణ్యతలను మరింత మెరుగుపరచడానికి అనుకూలముగా డా॥వైఎస్ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయము మరియు ఐసిఏఆర్ క్రింది విశ్వవిద్యాలయములను ఇందు చేర్చుకోవడం.

(vi) నర్సరీ రంగములో కొత్త/ఆవిష్కరణ సాంకేతికతల విషయములో నర్సరీ యజమానులకు విషయ పరిజ్ఞానమును పెంపొందించేందుకు. నాణ్యత గల మొక్కల సరుకును చీడ మరియు పీడ లేనివిగా ఉత్పత్తి చేయుట.

(vii) నర్సరీల ద్వారా సరఫరా చేయబడిన మొక్కల సరుకు నుండి ఉత్పత్తి చేయబడిన తుది ఉత్పత్తి, పండ్లకు మాత్రమే కాకుండా కూరగాయలు, పుష్పములు, మసాలా దినుసులు, మసాలాలు, అలంకరణ మరియు ఔషధ మొక్కలు మొదలైన వాటిని కూడా చేర్చడం జరిగింది.

(viii) ఎక్కువ సమయమును నష్టపోకుండా, అయితే రాష్ట్రంలోనికి కొత్త చీడపీడల ప్రవేశాన్ని నిరోధించే లక్ష్యాన్ని విభేదించకుండా దేశములోని వివిధ ప్రాంతాల నుండి క్రొత్త పంటలు/ మొక్కల జాతులను సేకరించుకొనేందుకు నర్సరీ యజమానులను అనుమతించుట.

(ix) లాట్‌లోని వివిధ జాతులను గుర్తించేందుకు/కనుగొనేందుకు రైతులకు సహాయపడటం మరియు ప్రధాన రంగములో జాతుల వారీగా పెంపకం చేపట్టే విధంగా మరియు వైవిధ్యంగల మిశ్రమమును నివారించేందుకు రైతులకు వీలు కల్పించడం.

చట్టము యొక్క ప్రస్తుత నిబంధనలు సదరు లక్ష్యాలను సాధించేందుకు అనువుగా లేనందున, సదరు చట్టమును తగురీతిగా సవరించేందుకు నిర్ణయించడమైనది.

ఈ బిల్లు పై నిర్ణయాన్ని అమలుపరుచుటకు ఉద్దేశిస్తున్నది.

**కురసాల కన్నబాబు,**
వ్యవసాయ మరియు సహకార శాఖమంత్రి.

## ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన వివరణ

బిల్లులోని ఖండము 1(2) వాటిలో నిర్దిష్టపరచబడిన విషయాలకు సంబంధించి అధిసూచన జారీచేయుటకు మరియు సాధారణముగా చట్టపు ప్రయోజనములను నెరవేర్చుటకు ప్రభుత్వమునకు ప్రాధికారమునిస్తున్నది.

ఆ విధంగా జారీచేయబడినట్టి అధిసూచన చాలావరకు ప్రక్రియాపరమైన విషయాలకు ఉద్దేశించినవే. వాటిని రాష్ట్ర శాసనమండలి ఉభయ సదనముల సమక్షమున ఉంచవలెను మరియు అవి శాసనమండలి చేయు ఏవేని మార్పులకులోనై ఉండును.

కనుక, ప్రదత్త శాసన నిర్మాణమును గురించిన బిల్లులోని పై నిబంధన సాధారణమైనది మరియు ప్రధానంగా ప్రక్రియాపరమైన విషయముల కొరకు ఉద్దేశించబడినది.

కురసాల కన్నబాబు,
వ్యవసాయ మరియు సహకార శాఖమంత్రి.

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ ఉద్యాన నర్సరీల రిజిస్ట్రీకరణ (క్రమబద్ధీకరణ) (సవరణ) బిల్లు, 2021ను రాష్ట్ర శాసనమండలి ఆమోదించిన పిమ్మట భారత సంవిధానములోని 200వ అనుచ్ఛేదము క్రింద అనుమతి నిమిత్తము గవర్నరుకు సమర్పించవలెను.

కురసాల కన్నబాబు,
వ్యవసాయ మరియు సహకార శాఖమంత్రి.

**పి. బాలకృష్ణమాచార్యులు,**
రాష్ట్ర శాసన మండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.